# మల్లెపువ్వులా ముళ్ళకంచెలా

ఉషశ్రీ

## (పూర్వ రంగం)

ఆకాశం నిర్మలంగావుంది.

అక్కడక్కడ చెదురు చెదురుగా ఓ మబ్బుతునక ఎగురుతోంది.

అంతవరకూ యీదరగాలి విసిరి అప్పుడే కాస్త సద్దుమణిగింది.

గాలి చల్లబడగానే, దొడ్డివైపు వచ్చి, మల్లి పందిరిదగ్గర వాల్చివున్న పడక కుర్చీలో నడ్డివాల్చి, భర్త రాకకోసరం ఎదురు చూస్తోంది స్వర్ణసుందరి. ఊరి చివర చెరువుగట్టుమీంచి విసిరే జువ్వలు మేఘ మండలందాకా దూసుకుపోతూ, కాంతిపూలు జిమ్ముతూ అంతలో కనిపించకుండా పోతున్నాయి. వాటిని తరుముకుంటూ సాగుతునాయి, హవాయ్ చువ్వలు. కొంతదూరం వెలుగులు చిమ్ముతూవచ్చి, ఆ ఎత్తుకి ఎగరలేక జారిపోతున్నాయి, పిచికలూ, వెన్నక్కాయలూ. మధ్య మధ్య పూలబుట్టల్లా పేలుతున్నాయి, పెద్దజువ్వలు. అడపా, దడపా చెవులు చిల్లులు పడేటట్లు టొట్ల ధ్వని వినిపిస్తోంది.

దీపావళింకా నాలుగు రోజులుండగానే గ్రామం అంతా దీపావళి కాంతులీనుతున్నట్లు అనిపించింది-స్వర్ణసుందరికి.

ఆకాశంలో తారాజువ్వలు పరుగెడుతుంటే చూస్తూ టొట్ల చప్పుడికి ఉలికి పడుతూ, ఆలోచనలోవున్న స్వర్ణసుందరి పాదాలముందు కాలిపోయిన హవాయి చువ్వ దబుక్కున పడింది.

ఉలిక్కిపడి లేచింది. ఇంకా ఆ బెదురు కొంగుని ఎరవు తగ్గలేదు. ఊతం సం కట్టిన వెదురుబద్ద చివర పట్టుకుని గోడవతలకు విసిరేసింది. మళ్లీవచ్చి కుర్చీలో కూచోబోతూ ఓసారీ గుమ్మందాకా వెళ్లి, ఉయ్యాల్లో పడుకున్న బాబుని చూసి, నిశ్చింతగా నిద్రించే వాడి చిరునవ్వుకి పులకించి, ఎదురుగా గోడమీద ఉన్న రాజరాజేశ్వరికి నమస్కరించి, వచ్చి కుర్చీలో కూర్చుంది.

"జీవితంలో ఎన్ని బాధలూ కష్టాలూ వచ్చినా భరించగలం, సమంగా వాటిని పంచుకోగల భాగస్వాములుంటే" అని తండ్రి ఎప్పుడూ ఎందుకు చెప్పేవాడో ఇప్పుడర్థమయింది స్వర్ణసుందరికి.

పెళ్ళయాక మూడు దీపావళులు హాయిగా, ఆనందంగా చిరునవ్వులతోనే గడిచిపోయాయి. ఆ మూడేళ్లూ, వారం రోజులముందునుంచీ భర్తతో కలిసి తను కూడా మతాబాలు, చిచ్చుబుడ్లూ, టపాకాయలూ, చక్రకాయలూ కట్టేది.

"ఎందుకొచ్చినఅవస్థ, పదిరూపాయలు పారేస్తే గంపెడు సామాను వచ్చిపడుతుంది—ఇంట్లో" అని పెద్ద మామయ్య అన్నాడు.

"నిజవే, మావయ్యా - రూపాయిన్నర పారేస్తేసుష్ఠుయిన భోజనం దొరుకుతుంది హొటల్లో..."

అని స్వర్ణసుందరి అంటుండగానే,

"అంతేనా, అయిదు రూపాయలు పారేస్తే అందమయిన ఆడదీ దొరుకుతుంది. అయినా పెళ్ళామనీ, సంసారమనీ తాపత్రయం తప్పడంలేదు" అన్నాడు, స్వర్ణభర్త.

"బావుందర్రా, మీ తంతు, ఆహాహాహా" మాటకి మాట కలుపుకుంటూ తోడూ నీడాగా చిలకా-గోరింకల్లా కాలక్షేపం చేస్తున్నారు. బావుంది బాబూ, బావుంది" అని సుఖంగా నవ్వేశాడు మామయ్య.

మామయ్య ఒక్కడేకాదు, చాలామందికి కలిగింది తమ దాంపత్యాన్ని చూడగానే ఆనందం, కొందరికి అసూయ కూడా కలిగిందేమో.

నలుగురయిదుగురు తన మొహం మీదనే అనేశారు - మొగుడికి ఏంమందు పెట్టావమ్మా. అంత అనురాగంతో చూసుకుంటాడూ, గీసిన గీటు దాటకుండా చేసుకున్నావే. పెట్టి పుట్టాలి... ఎన్ని జన్మల అదృష్టమో అటువంటి భర్త దొరకడం అని.

అలా వారు అంటున్నప్పుడు స్వర్ణకి సిగ్గువేసేది. భయమూ కలిగేది - కొన్ని కంఠాలు వింటుంటే, అయినా భగవతి రాజరాజేశ్వరి తనమీద కృపా కటాక్షాలు ప్రసరిస్తూనే వుంటుందని నమ్మి, ఆ తల్లికి మనసారా నమస్కరించింది.

అలా మూడు దీపావళులు గడిచాయి.

ఈ దీపావళి...

స్వర్ణ కన్నులు అర్ద్రములయ్యాయి.

గుండె కలుక్కుమంది.

అంతలోనె కన్నులు వొత్తుకొని, పైట చెంగు గుండెనిండుగా కప్పుకుని-

ప్రపంచంలో మంచిగా బ్రతకడం కూడా కష్టమే కాబోలు. ఎవరికీ ఏహానీ తలపెట్టకపోయినా, సుఖంగా బ్రతికే వారిని హింసించే స్వభావాలు కొందరికి వుంటాయి కాబోలు. తేలుకొండిలా -

చాటుమాటునా అంటు పొడిచి విషమెక్కించి బాధించేతత్వం మనుషులకూ ఉంటుందా...

స్వర్ణగుండె దడదడలాడింది.

ప్రతి దీపావళికి మిఠాయిలూ, బుట్టెడు బాణా సంచా తెచ్చి, ఎంతో కులాసాగా గడిపే పెద్దత్తయ్య కూతురు శ్రీదేవిని మొన్ననే ఉద్యోగంనించి తొలగించారు. అందుకు కారకులయిన వారు ఎంత దారుణంగా వలపన్నారూ... అనుకుంటూ కాగితం కలం అందుకుంది...


## (కథా ప్రారంభం)

గడియారం అయిదు గంటలు కొట్టింది.

మేనేజరు బూటు టకటక చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

టైపుమిషన్ల చప్పుడు ఆగింది. గుమాస్తాలు ఒక్కొక్కరే కుర్చీలలోంచి కదులుతున్నారు. అంతవరకూ ఫైలులోకి చూస్తున్న వెంకట్రామయ్య తన పక్క సీటువైపు చూశాడు. అది ఆరోజు ఉదయం నుంచీ ఖాళీగానే ఉంది. ఉదయం నుంచి సాయంత్రంలోగా అతను ఆఫీసువైపు పది, పదిహేనుసార్లు చూసి వుంటాడు. పది, పదిహేను సార్లలో అయిదారుసార్లు అతనికన్నులు చెమ్మగిల్లాయి. ఆ విషాదాన్ని యితరులు కనిపెట్టడం యిష్టంలేక తల వంచుకొని, జేబురుమాలుతో కన్నులు వొత్తుకుని పెద్ద ఫైలు తీసుకుని ముఖానికి అడ్డంగా ఉంచుకున్నాడు. ఎంత ప్రయత్నించినా అతనికన్నులు ఆ కుర్చీవైపు చూడకుండా వుండలేకపోయేవి. చూసి, పైకి వినిపించకుండా నిట్టూర్చడం, కన్నులువొత్తుకోవడం... అంతే. మధ్యలో రెండుసార్లు టైపిస్టు సుగుణవచ్చి, కాలక్షేపంకోసం కబుర్లు ప్రారంభించింది. రోజూ ఎంతో హుషారుగా ఆమెతో సరదాగా లోకాభిరామాయణం సాగించే వెంకట్రామయ్య ఆరోజు ఆమెతో ఐదు నిమిషాలయినా మాట్లాడలేకపోయాడు. మొదటిసారి ఆమె విసుక్కుని వెళ్ళిపోయింది. రెండవసారి వచ్చి కొంచెం కోపంగా చిరాకుపడి వెళ్ళింది, సుగుణ. కాని సుగుణకేంతెలుసు—వెంకట్రామయ్య మనసులో పడే ఆవేదన—

ఆరుమాసాలుగా అతని ప్రక్కకుర్చీలో కూర్చునే శ్రీదేవిని నిన్న సాయంకాలమే ఉద్యోగంనించి తొలగించారు. తొలగించడానికి కారణభూతులయిన వాళ్ళే ఆమెకు విందుచేశారు. ఆ విందుకు వెళ్ళవద్దని చెబుదామనుకున్నాడతను. కాని అతని నోట మాట పెగలలేదు, ఆమెను ఉద్యోగం నుంచి తొలగించిన వాళ్ళే ఆ విందు చేస్తున్నారని చెబుదామనుకున్నాడు. కాని, ఆ సమయంలో ఆమెవైపు చూడడానికే అతని కన్నులు లేవలేదు. విందుకి వెళ్ళలేక పోయాడు. ఎప్పుడు విందు జరిగినా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా అందరినీ నవ్విస్తూ, వీడ్కోలు తీసుకునే వారిని గురించి, నాలుగు మంచి ముక్కలు మాట్లాడే వెంకట్రామయ్య విందుకి హాజరుకాకపోవడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. అతనికోసం వెతికారు కూడా! ఆసమయానికి అతను తప్పించుకు వెళ్ళిపోయాడు.



విందు పూర్తి అయి, శ్రీదేవి యింటికి చేరిన అయిదు నిమిషాలకి ఆమె యింటికి వెళ్ళాడు. చిరునవ్వుతో శ్రీదేవి స్వాగతమిచ్చింది. అతను నవ్వలేకపోయాడు. లేకపోగా తల యెత్తి కూడా చూడలేకపోయాడు. దించిన తలతో కుర్చీలో కూర్చున్నాడు. ఎదురుగా కుర్చీలో ఆమె కూర్చుని—

'మీరు రాకపోవడం అందరికీ బాధ కలిగించింది. కాని, అంత దుర్బల హృదయులేమిటి మీరు. ఉద్యోగం పోయిన నేనే నిశ్చింతగా ఉంటే మీకెందుకంతబాధ, కాని చూశారా, ఉద్యోగం తీయించిన, తీసేసిన వాళ్ళు హాయిగా నవ్వుతూ, నన్ను పొగుడుతూ ఆశీర్వాదాలతో ఉపన్యాసాలిచ్చారు. నాకు జాలేసింది, అంత నీచపు బ్రతుకులు ఎలా బతుకుతారా అని. అయినా, ఈరోజు కాకపోతే రేపయినా భగవంతుడు నాకు మరోదారి చూపించకపోడు. జీవితంలో యిటువంటి అనుభవం కూడా కావలసిందే. ఇకముందు ఇంత అమాయకంగా ఉండకుండా కొంత జాగ్రత్తగా మసిలే అనుభవం సంపాదించుకున్నాను...అంటూ శ్రీదేవి – వెంకట్రామయ్య వైపు చూసే సరికి, అతను కన్నులు ఒత్తుకుంటున్నాడు.

'అదేమిటి అంత యిదవుతున్నారు. నేనొచ్చి ఆరుమాసా లవలేదు. ఈ ఆరు మాసాలలో రెండున్నర మాసాలు మీ పక్కనే నేను పనిచేస్తున్నట్లే తెలీదు. ఇంక మూడుమాసాలు, మనమేదో కాస్త కులాసగా మాట్లాడుకున్నది. మీరు ఏడెనిమిదేళ్ళుగాపనిచేసేచోటు, నాకంటె ఎందరో కావలసిన వారున్నచోటు, అటువంటిది మధ్యలో వచ్చి, మధ్యలో వెళ్ళిపోయిన నాకోసం అంత బాధపడతారు దేనికి... తప్పు, తప్పు... శుక్రవారం, అనుర సంధ్య... ఆడవాళ్ళే కాదు, మగవాళ్ళయినా ఈ సమయంలో కంట తడిపెట్టడం మంచిదికాదు.'

అని తన డ్రాయరు మీది జేబురుమాలందిచ్చి.

'కళ్ళు తుడుచుకోండి. మగవారు మీరు అంత ఆడపిల్లలా...'

అని చిన్న నవ్వు నవ్వింది.

జీవితంలో ఎన్నో కష్టాలు, బాధలూ, క్లేశాలు ఎదుర్కోనవలసి వచ్చినప్పుడు కూడా కంటతడి పెట్టకుండా గుండెనిబ్బరం చేసుకుని, అన్నిటినీ అనుభవించిన వెంకట్రామయ్య ఆ దుఃఖాన్ని దిగమింగ లేకపోయాడు. ఏదో మాట్లాడదామని తలయెత్తాడు కాని, పెదవులు విడలేదు.

'శుక్రవారం మహాలక్ష్మి వెళ్ళిపోయింది' అంటున్నప్పుడతని గొంతు గద్గదమయింది.

'ఏమిటి మీరంటున్నది. నావంటిదాన్ని ఉండి యెంత, లేకపోతే యెంత! అంతటి కంపెనీలో. ఏదో మీకు నామీద అభిమానం ఉండబట్టి అంతమాట అంటున్నారు. అంతేతప్ప నాలాంటివాళ్ళు కోటికి కోటిమంది దొరుకుతారు. అని గుమ్మందాకావెళ్ళి, అక్కడ కాఫీ కప్పుతో

నిలబడ్డ మేనత్త చేతిలోంచి, అది అంద తెచ్చి అతని వారగా ఉంచి—

'తీసుకోండి, ఎవరయినా చూ కావుండదు, కళ్ళు తుడుచుకోండి. దేవు అనుగ్రహిస్తే యింతకంటె మంచి ఉది గం దొరకవచ్చుగా, అయినా మనవా తెలివిలేనివాళ్ళు మనమీద అధికా చేసేచోట, మనకంటె తెలివితక్కు వాళ్లు మన పదవులకోసం యెత్తులు వే చోట, ఉండడంకంటె సుఖంగా ఆక ళంనుంచి బైటపడడం మంచిదికా టూరా. నిజమే - అన్నిచోట్లా యిలా ఉండవచ్చుకాని, యింతపేరుపడ్డ కం పెనీలోకంటె, కొత్తగా ఆరంభించే సం అయితే వాటిని వృద్ధిలోకి తెచ్చామ తృప్తికూడా ఉంటుందిగా. అయినా నిలా మాట్లాడితే అందని ద్రాక్షపం పులుపనే సామెత చెప్పుతారు.'

అంటూ మరోసారి నవ్వింది.

'మిమ్మల్ని వంచించి ఉద్యోగంలో తీసేసినవాళ్ళు వాళ్ల ఖర్మ అనుభవిం పోరు. భగభంతుడున్నాడు. వాడు క మూసుకు నిద్రపోవడం లేదు లెం వస్తా...' అని లేస్తూ చేతులు జో చాడు వెంకట్రామయ్య.

'అదేవిటి, అలా వెళ్లిపోతున్నా కాఫీ తీసుకోండి' అంది నిలబడి.

'ఇప్పుడేమీ తీసుకోలేనండి. ఇం అన్యాయానికి మేనేజరు తలవ దన్నుకోలేదు. కనీసం అకౌంట్స్ సెక్షన్ పనిచేసే ముగ్గురితోనూ అయినా సం దించవలసింది. ఎంత గుమస్తా వెధ మయినా, యిన్నేళ్ళుగా కంపెనీ వృద్ధికి కృషిచేస్తున్న వారితో మాట్లాడి వాడి పుట్టి మునిగిపోదే. కానివ్వం వెకిలి నవ్వులు నవ్వుతూ, కాస్సేపు మీ పడి మాట్లాడినంతలో ఆ పశువు మ విని యింత చేస్తాడా... చూద్దాంలెం అదెంతకాలం అలా ఆడిస్తో, నడుస్తుంది ఇంకా ఎందర్ని కంపెనీనుంచి తో గిస్తుందో.'

అంటున్నప్పుడు వెంకట్రామయ్య పళ్ళు పటపటలాడినా, కళ్లు నీ తిరుగుతూనే ఉన్నాయి.

'పాపం, అనవసరంగా ఆ అమ్మా నెందుకు ఆడిపోసుకుంటారు. ఏదో పరిచయంకొద్దీ, చనువుకొద్దీ మన కంపెనీకి రెండు మూడుసార్లు వచ్చింది. ఆ రెండు మూడుసార్లలోనూ ఆవిడ నాతో మాట్లాడింది కూడా చాలా తక్కువే. మూడో సారి కాబోలు ఏదో బిల్లు పాస్ చేయించుకుంటూ, ఈ కంపెనీలో తనకు ఉద్యోగం యిప్పించమని అడిగింది. నేనెంతదాన్ని అన్నాను. ఆ అమ్మాయి నవ్వుతూ మీపాటి అందం ఉంటే, నేను ఈ కంపెనీ మేనేజరుగా వచ్చేదాన్ని అంది. నాకు నవ్వొచ్చింది. ఇంతటి కంపెనీ వ్యవహారాలు చూడడానికి అందచందాలా ప్రధానం అని. ఎంత అనుభవం, లోక జ్ఞానం ఉండాలంటారు. మీవంటివారి ముందు (నే)నే ఏమాత్రం అనుభవం లేనిదాన్నని సిగ్గుపడుతూ, పనిచేసే దాన్నే... అటువంటిది; నాపాటి కూడా పరిఅనుభవంలేని తను ... అయినా ఏవిటో, అమాయకురాలు.'

అని నవ్వింది, శ్రీదేవి.

ఆ నవ్వులో కాంతిలేదు, లేకపోగా గుండెలుపిండే బాధ నిండిన నవ్వది.

వెంకట్రామయ్య నిర్విణ్ణుడయాడు.

జీవితానికి చక్కని బాట వేసుకోగలిగిన ఉద్యోగంనుంచి, తొలగించడానికి, చిరునవ్వుతో పలకరిస్తూనే పన్నాగం పన్నిన వ్యక్తిని, ఈవిడ యేమాత్రం కోపం లేకుండా, అమాయకురాలని కూడా ఎలా అనగలుగుతోంది.

తనకే అటువంటి అన్యాయం జరిగితే, ఆ జరిపిన వ్యక్తిని నడివీధి కీడిపించి, నలుగురిమధ్యా నిలబెట్టి, నాలుగు కడుగులు కడిగేసి ... అనుకుంటున్నప్పుడు వెంకట్రామయ్య పాదాలు భూమిని గట్టిగా అణచిపెట్టాయి.



"ఈ పూట మీరు మా యింట్లో భోంచేసి వెళ్లండి" అంది శ్రీదేవి. అతను ఒక్కసారి ఆమె ముఖంలోకి చూసి-"పాపంచేసిన వారేకాదు, ఆ పాపాన్ని ఎరిగి ఉండి సహించేవాళ్లుకూడా పాపాత్ములే. అటువంటి పాపిష్టివాణ్ణి; నాకు మా మొహం చూసే హక్కుకూడా లేదు."

అని, అరచేతుల్లో తల బిగించుకున్నాడు.

"మీరు అనవసరంగా బాధపడుతున్నారు..."




అని, ఆమె యింకా యేదో అనబోతుండగానే-"కాస్సేపు నన్నిలా కూర్చోనివ్వండి. తన బావగారికి మీ ఉద్యోగం యిప్పించడంకోసం, మీచేత ఆ తప్పుడు బిల్లుమీద సంతకం తీసుకుని, యింత చేసింది, అటువంటి పిశాచం..."

అంటుండగా, అతని కంఠం నరాలు ఉబ్బాయి.

"బాధ్యతతో నిర్వహించవలసిన స్థానంలోఉన్న నేను కళ్ళు మూసుకు సంతకంపెట్టడం నా తప్పుకాదంటారా. తెలిసినా, తెలియకపోయినా నిప్పుమీద చెయ్యిపడితే కాలకుండా ఉంటుందా. మనం తప్పు చేసి, దాని కెవరినో బాధ్యుల్ని చేయడం మరో తప్పు, వెంకట్రామయ్యగారూ. పైగా ఆ అమ్మాయి నాకు ఉపకారమే చేసింది. నవ్వుతూ మాట్లాడుతూనే గోతులు తవ్వేవాళ్ళుంటారని అనుభవంమీద గ్రహింపజేసింది. కాదంటారా."

అంది, శ్రీదేవి.

"మీరు మనుషుల్లో పుట్టవలసినవారు కారు, దేవతామూర్తులు" అని చేతులు జోడించాడు.

"అంత పెద్ద పెద్ద మాటలని నన్ను గొప్పదాన్ని చెయ్యకండి. ఏదో మీవంటి వారి అభిమానం ఉంటే అంతే చాలు" అని నమస్కరించింది.

అతను, భారంగా నిట్టూర్చి, కన్నులు ఒత్తుకుంటూ లేచి, గడప దాటేశాడు.

శ్రీదేవి మరొక నిట్టూర్పు విడిచి, గడపదాకా వచ్చి-

"ఎప్పుడేనా, జ్ఞాపకంవస్తే ఓ మాటు మా యింటికొస్తూండండి" అంది.

వెంకట్రామయ్య జవాబేమీ ఇవ్వలేక, కృతజ్ఞత నిండిన చూపులతో మెట్లు దిగేశాడు.

●

నిన్న సాయంత్రం జరిగిన ఈ సంఘటన అంతా మనసులో మసులుతూండగా, అతని కన్నులు చెమ్మగిల్లాయి.

అందరూ వెళ్లిపోయినా కుర్చీలోంచి లేవలేకపోయాడు. ఫైలు మీద తల వాల్చుకుని అలానే పడుకున్నాడు.

నైట్ వాచరొచ్చి-

"బాబయ్యా, నిద్దరోతన్నారా"

అన్నాడు, నవ్వుతూ.

"లేదు పుల్లయ్యా బాగా తలనొప్పిగా ఉంది. కొంచెం టీ తెచ్చి పెడతావా"

అన్నాడు.

"సిత్తం బాబయ్యా"

అంటూ పుల్లయ్య కదలబోతుండగా-

"పుల్లయ్యా, అమ్మగారిని ఉద్యోగం లోంచి తీసేశారురా అన్నాడు." వెంకట్రామయ్య.

"ఏ అమ్మగార్ని బాబయ్యా, ఆ బర్మాముడి అమ్మాయి నాండీ. దానికి శాస్తి జరగాల్సిందేనండీ. మొన్న రేత్రి బాబయ్యా, అదీనీ యింకో కొత్తగుంటూకలిసి వొచ్చినారయ్యా. అదేనండీ. ఆయాల. వారంరోజుల క్రితం మన శ్రీదేవమ్మ గోరితో మాట్టాడి పోయినారు కదండీ, మాంచి ఏనుగుగున్నలా, చావనచాయగా యెకిలి నవ్వుతో, మొగాళ్ళందర్నీ రాసుకుంటూ, పైట తీసేసి ఇసురుకుంటూ, గుర్రవుడెక్కల్లా చప్పుడుచేసే జోళ్ళేసుకుని, పెదాలమీద ఎర్రరంగుతో, ఆళ్లబామ్మరిదంటూ, ఎవుణ్ణో తీసుకొచ్చినారు కాదండీ ... అయమ్మలూ, మన బర్మాముడి అమ్మాయీ ... ఇద్దరూ మేనేజరుగారితో కలిసి రేత్రి పదింటిదాకా తాగుతూనే ఉన్నారండి-ఆఫీసులో."

అంటూ గుక్కతిరక్కుండా చెప్పుతూంటే-

"ఏవిట్రా ఆఫీసులో త్రాగడమే"

అన్నాడు, వెంకట్రామయ్య.

"అట్టానూత్తారేటి బాబయ్యా - ఈ కంపెనీకి కాని రోజులొచ్చినై. ఇంకా తవరిలాంటి మహానుబావులూ, శ్రీదేవమ్మగారిలాంటి మాలచ్చిమి తల్లులూ ఉండబట్టి..."

అంటుండగా-

"లేదురా, శ్రీ దేవమ్మని తీసేసారు, ఉద్యోగంలోంచి" అన్నాడు వెంకట్రామయ్య.

పుల్లయ్య కళ్లు గిర్రున తిరిగాయి.

గుండె ఆగినంత పనయింది.

వాడి చెవుల్ని వాడు నమ్మలేక పోయాడు,

రెండు, మూడు క్షణాలు నిశ్చలంగా ంసి-

"ఏటి బాబయ్యా, ఏయమ్మ పాదం ట్టాక మన కంపెనీ వ్యాపారం ఇంత రిగిందో ఆయమ్మను తీసేశారా... న మేనేజరే యింత పనిచేసిండీ..."

అంటుండగా, వాడి గొంతునరాలు ంగాయి. కళ్లు బాష్పవృష్టి కురిశాయి దాలు భూమికి అతుక్కు పోయాయి.

"బాబయ్యా..."అంటూ కూలబడి-

"ఆయమ్మకి హాని తలపెట్టిన వాళ్లని గవంతుడు కనికరించడు బాబయ్యా పెద్ద బిడ్డకి పురుడొచ్చి ప్రాణం ాదికి వస్తే, ఆయమ్మ మా యాధి నే ెడతా, లోనకు తొంగి చూసి- బయ్యా, మా బాధ గమనించి అడనే ాకుని, డాక్టర్ని రప్పించి, నా బిడ్డని ాకు దక్కించిందయ్యా" ఆ పట్టుపట్టు ారంరోజులు, నా బిడ్డ మంచందిగి తిరిగే రకూ, రోజూ రెండు పొద్దులావచ్చి ాసి పొయ్యేవారు బాబయ్యా. డాక ెరుగారికి బిల్లిద్దామని యెడితే అమ్మ ోరు కట్టేసి నారన్నారండి. రెండొందల ాతిక రూపాయలు. బాబయ్యా, రెండొం లపాతిక రూపాయలు. ఆ మాటకూడా ాతో అనలేదు బాబయ్యా. అంతటి ేనత బాబయ్యా. పొద్దుగాలేవి మొక్కాలి. మన కావయ్యలేడండీ, అడి పెళ్లానికి సచ్చే జబ్బుచేస్తే ఆఫీసోళ్ళు సెలవు జీతం తెగ్గోసినప్పుడు, అమ్మ ోరు అడింటికిపోయి... నూరురూపాయ చ్చారు బాబయ్యా ... కలికాలంలో ూడా అట్టాంటి మా తల్లులుంటారనుకో ేదు బాబయ్యా. అయమ్మని కొలువు ోంచి తీసేసారా ?" అంటూ బావురు మన్నాడు.

"బొన్నా, అమ్మగారు ఒక బిల్లులో పది హేనురూపాయలు ఎక్కువవేసి ఆ రూపాయలు ఆవిడ తినేశారని..."

ఇంక వెంకట్రామయ్య గొంతు పెగల ేదు.

"పదేను రూపాయలా... అన్న యెద వెవడండీ" అన్నాడు కోపంగా లేచి ల్లయ్య.

"తప్పు, తప్పు ... అలా పేలకు." న్నాడు వెంకట్రామయ్య.

"సెప్పండి బాబయ్యా, అది పిలక జాడించి, మేనేజరుగారిముందు పెడతా" అన్నాడు, మీసంమీద చేయ్యేసి.

"అదేరా పుల్లయ్యా, మన తెలివి తక్కువ. ఆ రాత్రి మేనేజరుగారితో ాగడానికి వచ్చిన గుర్రవుడెక్కల అమ్మాయి ..." అన్నాడు వెంకట్రామయ్య.

"దాని సిగతరగా ... మేనేజరుగారి ఋ రేమయినాద డీ"

"ఆ పిల్ల చిరునవ్వుతో ఖరదయిందిరా. రేపు నీ ఉద్యోగం, ఎల్లుండి నా ఉద్యోగం ... " అని వెంకట్రామయ్య లేస్తుండగా.

"బాబయ్యా, ఈ కంపెనీకి కాని రోజులొచ్చినై. ఆ యమ్మలాంటి దేవతమీద యింత మోసమా ... ఎదవ బుద్దులు ... చదువుకున్నాళ్ళకే వుడుతున్నయండీ బుద్దులు. పొద్దుగాల లేచి ఆ యమ్మపేరు తలుసుకుంటే పాపాలు పోతయే ..." అంటూ కంటతడిపెట్టాడు.

వెంట్రామయ్య లేచినవాడు లేచినట్లే మళ్ళీ కూర్చుని, ప్రక్కనున్న కాలీసీట్లోకి చూసి, బరువుగా తల దించుకున్నాడు.

(స్వస్తి)

కథంతా విని బరువుగా నిట్టూర్చి, స్వర్ణసుందరి భర్త: "కథ పట్టుగానే నడిచింది కానీ, వెంకట్రామయ్యకి, శ్రీదేవికి, మరింత సాన్నిహిత్యం లేకపోతే దీనికి ప్రాణం ఉండదూ" అన్నాడు.

"ఆ సాన్నిహిత్యం లేదని ఎందుకనుకోవాలి" అంది స్వర్ణసుందరి, చెమ్మగిలిన కనులు ఒత్తుకుంటూ.

"అది తమరు వివరించలేదు. పైగా మీ అత్తయ్య కూతురుకనక ఆ ఛాయ నీకు కిట్టలేదు. పెళ్లయిన నాలుగేళ్లకే ఆమె మొహాన కుంకుమ చెరిగిందనీ, అయినా నిగ్రహంతోనే జీవిస్తూ, యింత కాలానికి వెంకట్రామయ్యవంటి వాణ్ణి... అనీ అలా వివరించాలి", అన్నాడు భర్త.

"అదంతా నేనే చెప్పితే యింక పాఠకుడి ఊహకి అవకాశమేదీ ... నడవండీ, వాళ్లిద్దర్నీ భోజనానికి పిలుద్దాం" అని నవ్వుతూ లేచింది.

●●●